'బెర్నార్డ్ షా ఏమన్నాడంటే...' అని ఆరంభించేను పిచ్చాపాటీ.


'వాడెవడండీ?' అని ఎదురు ప్రశ్న వచ్చింది టక్కున.

'తెలీదూ? బెర్నార్డ్ షా? ప్రపంచ ప్రఖ్యాత నాటక కర్త!'

'నాకు తెలీదు'

'పోనీ షేక్స్పియర్ ఏమన్నాడో వినండి...'

'ఆయనెవడండీ?'



# అక్షరజ్యోతి

మంథా వెంకట రమణారావు

'తెలీదూ? ఆయన మహా రచయిత! ఆయన రాసిన మ్యాక్‌బెత్, హేమ్లెట్ నాటకాలు చదవలేదా?'

'లేదు'

'అయ్యో! అయితే నీ బతుకు నిరర్థకం. తెలుగులో వెలిగించేవా చదువు? పోనీ తెలుగు వారన్నదే చెప్తాను విను. తిక్కనగారేమన్నారంటే...'

'వాడెవడు?'

'పోనీ విశ్వనాథ, రాయప్రోలు...'

'నాకెవరూ తెలీదే?'

'పోనీ, వార పత్రికల్లో సీరియల్సు రాస్తూ పేరు సంపాదించుకున్న వర్తమాన రచయితలు రచయిత్రుల పేర్లు వినే వుంటావు. ఎందరో రాణులు, దేవీలు, మూర్తులు. రావులు, రెడ్లు, శాస్త్రిలు వరసపెట్టి రాసేస్తున్నారు. వారన్నా తెలుసా?'

'ఎవరూ తెలీదు బాబూ!'

'ఇది తెలుగు జాతికే తీరని అవమానం! పత్రికలంటూ వున్నాయనీ, అవి రిక్షావాడికి కూడా బోధపడేంత సులభ శైలిలో సాహిత్యాన్ని అందిస్తూ సాహిత్య సేవ చేస్తున్నాయనీ నీకు తెలీదూ?'

'తెలీదు!'

'ఏం? ఎందుకు తెలీదు? తెలుసుకునే ప్రయత్నం మవ్వెందుకు చేయలేదు?'

'ఎందుకు చెయ్యలేదా? నంబర్ వన్—నాకు వాటిని చదవడానికి టైము లేదు. నంబర్ టూ—వా

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్


టని కొనడానికి డబ్బు లేదు—నం బర్ త్రీ—వాటిని చదవాలన్న కోరిక లేదు. ఎందుకు చదవాలి వాటిని?'

'అదేం ప్రశ్న? చదవడం వలన ఎన్నో సంగతులు తెలుస్తాయి. ప్రపంచంలోని కష్ట సుఖాలు అర్థ మవుతాయి.'

'ఇప్పుడు అర్థమవలేదు కనకనా? అందుకు పుస్తకాలే చదవనక్కర లేదు. వాటిని చదవడం వలన నా కష్టాలు పోతాయంటే చెప్పు, చదువుతాను!'

'ప్రపంచాన్ని అర్థం చేసుకోగ లవు.'

'నేను అర్థం చేసుకున్నా మానినా,




ప్రపంచం ఒకేలా వెళ్తోంది. ఉపని షత్తులు చదివినా, గీత చదివినా, ఆ పూటకి అన్నం ఎక్కడ్నించొస్తుందా అన్న విషయం వరకే మన ఆలో చనలు పరిమితం అవుతున్నాయి. ఈ రచయితలు ఏం రాస్తున్నారు? పరుల కష్టాల గురించి రాస్తారు. ఎవరి కష్టాలు వారికి తెలుసు. మాకు చెప్పడం వల్ల వాళ్ళేం ఆరుస్తున్నారా? తీరుస్తున్నారా? ప్రేమ గురించి రాస్తారు. సెంటూ, పౌడరూ, చందనం పబ్బూ, ఎయిర్ కండి షన్డ్ గదుల్లో డన్లప్ పరుపులూ, అవి పూసుకుని మగా ఆడా వేట గురించీ, ప్రేమ గురించీ రాస్తారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తారు. అంతకన్న ఏముంది సాహిత్యంలో? ఆ డబ్బులుంటే నేను, నా పెళ్ళాం, పిల్లలూ మరో కిలో బియ్యం కొనుక్కుని తింటాం. ఆ సమయం మిగుల్తే నేను పార్ట్ టైము జాబు చేసుకుంటాను.'

స్తుంది.'

'నీ సంగతి తీసుకో? నీ మన సెంత వికసించింది? రోజూ ఏదో మిష పెట్టి ఏడుస్తూ వుంటావ్! నీ పెళ్ళాం పిల్లల మీద చిర్రుబుర్రు లాడుతావ్! ధరలు పెరిగేయని ఏడుస్తావ్. ఆఫీసులో పని ఎక్కు వయిందని గోల పెడతావ్. ప్రభు త్వాన్ని తిడతావ్. నీ ఠాగూరూ, స్ప్రేతే నీ కెంత సాయపడ్డారు? '

'అది వేరయ్యా!'

'ఏది వేరూ? ఆ పూటకి తిండి దొరక్కపోతే స్ప్రేతేని తలచు కుంటావా? నువ్వూ అందరిలానే అన్నంతింటావ్ కాని ఠాగూర్‌గారి కవిత్వాన్ని తినవు కదా? అందరి లానే పశువులా పెళ్ళాంతో క్రీడి స్తావ్ కాని ప్రబంధాలలో రాసినట్టు



చెయ్యవు కదా? ఇకపోతే రోజు రోజుకీ నీ ఒళ్ళు బలిసి, కుళ్ళి, చస్తుంది. కాల్చేస్తారు.'

'ఛీ! ఛీ! నువ్వు రాతి యుగం మనిషివి. సున్నితంగా మాట్లాడడం కూడా నీకు తెలీదా? మనిషంటే చర్మంతో కప్పిన మాంసపు మూట కాదయ్యా! బత కడం తినడం కోసమే కాదయ్యా! మనిషి బుద్ధి జీవి. బతుక్కి ఒక లక్ష్యం వుంది. మోక్ష సాధన!'

'అయ్యా! పుట్టడం ఒకే విధంగా అందరూ పుడతారు. చావడం అందరూ ఒకేలా చస్తారు,

## ◆ జగత్తుకే రామ్ రామ్

భారతీయ జనతా పార్టీ అగ్రనాయ కుడు అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్తగా ప్రసిద్ధుడు.

ఆయన పార్లమెంట్‌లో కూడా సమయస్ఫూర్తితో, మంచి అర్థవం తమైన చణుకులు విసిరి సభికులని నవ్వులజల్లులో ముంచివేసే గడుసరి.

ఒకసారి రైలు ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలతో పాటు ప్రభుత్వము, పార్లమెంటు సభ్యులు గందరగోళ స్థితిలో పడిపోయారు.


అప్పటి రైల్వే మంత్రి జగ్‌జీ వన్‌రామ్ ఈ ప్రమాదాల విష యంగా ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నారు.

ఇంతలో వాజ్‌పేయి లేచి "ఇప్పుడు రైలు ప్రయాణం చేయ డమంటే ప్రయాణీకుడు ముందు 'జగ్' (ప్రపంచానికి) 'జీవన్' (జీవి తానికి) శాశ్వత వీడ్కోలు చెప్పి 'రామ నామం' పెదిమల మీద ఉచ్ఛ రిస్తూ రైలు ఎక్కవలసిన పరిస్థితి వచ్చేసింది!" అన్నారు.

ఆ సమాధానం పూర్తిగా 'జగ్‌జీ వన్' మినిష్టరుగారి పేరుమీద ఆశు వుగా అల్లిన శ్లేషార్థంతో చెప్పడంతో, ఆ పూట సభంతా నవ్వులతో దద్ద రిల్లిపోయింది.

జగ్‌జీవన్‌రామ్‌గారు స్వయంగా ఆ హాస్యాన్ని ఆస్వాదించి ఆనందిం చారు.

—ఎం.డి.సౌజన్య



'బతకటం అంటే తిండి తినటా నికేననుకుంటున్నావా? ఓ కల్చర్ అనీ, ఓ రసిక హృదయతనీ వుండ క్కర్లేదా? ఠాగూర్‌నీ, స్ప్రేతేనీ చదువుతే మనిషి మనసు వికసి

గుండాగి. అందరి ఒంటిలోనూ ఒకే శరీర భాగాలున్నాయి, ఆడా మగా అని తప్పిస్తే. ఈ విశ్వంలో మనిషీ,

తక్కిన జీవరాసులూ ఒక్కటే నీ గొప్ప ఏమీ లేదు. నీకు మెదడులో గ్రే మేటరు కొంచెం ఎక్కువ.

అందువల్ల నిన్ను నువ్వు నైస్‌గా మోసం చేసుకుంటున్నావు. నీకు అందుబాటులో వున్న వారిని మోసం చెయ్యడం, నాశనం చెయ్యడం నీకు సరదా. కడు పుకి ఆకలిలానే నీ బ్రెయిన్‌కి ఆకలి వుంది. ఆ ఆకలి అన్నంతో తీరదు. దానికి పవరు కావాలి. నువ్వు మహా రచయితలనందర్నీ చదివి నా మీద పవరు సంపాదించేనను కుంటున్నావు. నీ మెదడు నిన్ను ఈ థియరీలతో మోసం చేస్తోంది. దానిని మేసేసరికి నీ జీవితం సరి! ప్రపంచాన్ని నువ్వు ఏం చూసేవ్?'

'నేనొప్పుకోను!'

'నీ ఆలోచనంతా పవర్ కోసమే! పెళ్ళాం మీద మొగుడి పవర్ మొగుడి మీద పెళ్ళాం పవర్.

పాఠకులమీద రచయిత పవర్. ప్రేక్షకుల మీద నటీనటుల పవర్. ప్రజల మీద నాయకుడి పవర్. ఫైళ్ళ మీద గుమస్తా పవర్. రాజకీయాల మీద మతాల పవర్. విద్యాలయాల మీద స్టూడెంట్ల పవర్... ఇవన్నీ పవర్లే! ఉన్న పవర్‌ని విస్తరించుకుందామని ప్రతివాడి తాపత్రయమూనూ...'

'షాని చదివేవా అంటే ఇంత అడ్డదిడ్డంగా వాదిస్తున్నావ్! షెల్లీని, కీట్సుని, కృష్ణశాస్త్రిని చదవని బతుకెందుకు? చలాన్ని చదవనివాడివి తెలుగువాడి వెలాగయ్యావు?'

'ఏం తెలుస్తుంది వాళ్ళని చదువుతే?'

'ఏం తెలుస్తుందా? ఓయ్ పిచ్చివాడా! అప్పుడు నువ్వు చెట్టుని చెట్టులా చూడవు. చక్కటి పూల పల్లకీలా చూస్తావు. పువ్వుని చూసి నీ ప్రియురాలనుకుంటావు. నీ ప్రియురాలి ముఖాన్ని చూసి పున్నమి నాటి చంద్రబింబ మనుకుంటావు. ఆమె కళ్ళు నీకు కలువ రేకుల్లా కనిపిస్తాయి.

ఆమె కనురెప్పల నీలి నీడలలో సేదదీరుదామనుకుంటావు!'


'ఏమో నాకవేవీ తెలీవు. నీ ప్రియురాలు నీలో ఆ భ్రాంతి కలిగించాలంటే చాలా మదుపు కావాలి. సుగంధ పరిమళాలతో కలసిన షాంపూతో ఆమె తలంటుకోవాలి. అప్పటిక్కాని జుత్తుకి పట్టిన చుండు వాసన పోదు. ఒంటిని చందనం సబ్బుతో రుద్దుకోవాలి. అప్పటిక్కాని ఆమె ఒంటి చెమట కంపు పోదు. ఇంక ఆమెకు మేకప్ సామగ్రి, చీరలూ కొనే సరికి నీ నెల జీతం సరి. ఆమె చీర సింగారించుకుని, నగలు పెట్టుకుని సినీ తారలా తయారయితేకాని నీలో ఆ భ్రమ కలగదు. అందం చర్మమంత లోతే అన్న నానుడిలో నిజం లేక పోలేదు. అమ్మవారు పోకి ఆమె ముఖం నిండా గుంటలు పడితే, లేదా ఏదో చర్మ రోగమొచ్చి ముఖం నిండా మచ్చలు పడితే నీకామె ముఖం చంద్ర బింబంలా కనిపించదు.'

'నీతో మాట్లాడ్డం టైమ్ వేస్టు... సెలవ్.'

* * *

'ఏం నాయిడూ నీకు నన్నయ్య తెలుసునా? తిక్కన్న తెలుసునా?'

'నా అయ్య, నా అన్న తెలీక పోవడమేటి బాబూ? బాగా తెలుసు.'




'వాళ్ళు కాదు నాయిడూ! నే చెప్పిన వాళ్ళు మహా కవులు!'

'కవులా! బూమిని కవులుకిస్తారా అల్లు?'

'పోనీ వాళ్ళ సంగతొదులు. ఈ ఊరు వార పత్రిక లొస్తాయా?'

'అయ్యేటి బాబూ?'

'సినిమా స్టారు కవర్ పేజీలతో వారం వారం వస్తాయి.

'నానెప్పుడూ సూడనేదు బాబూ. పట్టంలో ఒస్తాయి గావాల! మా మునసబుగోరబ్బాయి పుత్తకాలు తెస్తాడు బాబూ. అందల ఏటుంటది బుల్లిబాబూ సదవడానికి?'

'వీటిలో మంచి మంచి కథలూ, సీరియల్సూ వుంటాయి. ఆ సీరియల్సులో నీ గురించీ నీ బాధల గురించి రాస్తారు రచయితలు. నీ కొడుకులన్నా చదవారా?'

'ఏటో బాబూ తమరంటున్న చంగతులు నా కర్దమవటం నేదు.'

'ఇన్ని స్కూళ్ళు తెరిపించేమే. నిరక్షరాస్యతని నిర్మూలించడానికి కంకణం కట్టుకున్నామే? అక్షర జ్యోతులు ప్రతి పల్లెలోనూ వెలిగించేమే?'

'యిసుకూల్లు బూజులు పట్టి పాడయినాయి బాబూ! ఆటిల మా బర్రెలు జత గలుస్తుంతాయి.'

'ఎంత పని యింది! సీరియల్ చదవగలిగేపాటి జ్ఞానమైనా నీకు లేకపోయిందే. పోనీ నేను నీకు చదివి వినిపిస్తాను విను. నేను రాసిన సీరియలే ఇది.'

'యింటానికి నాకు సమయం నేదు బాబూ! తమరి పేరేటన్నారు?'

'నా పేరు సత్యమూర్తి. నిజాన్ని తప్ప మరొకటి చెప్పను నా రచనల్లో! నిజం తప్ప మాటాడను. నా నవలలో. నువ్వు పడే బాధలను వివరంగా రాసేను. విను.'

'అంటే ఏటి రాసేరు బాబూ?'

'ఈ నవల్లో నీ భూమిని పెద్ద రైతు కాజేస్తాడు. గతిలేక నువ్వు నీ పెళ్ళాం పిల్లల్తో పట్నం పోతావు. అక్కడ ఫేక్టరీలో కూలీ ఉద్యోగం సంపాదిస్తావు. ఫేక్టరీలో ఏక్సిడెంటయి నీ కాలు విరుగుతుంది. నీ కూతురికి మాన భంగం జరుగుతుంది.'

'బాబూ! ఏటలా అబద్దాలు రాసినారు?

యిలాటి మాటలేడవన్లి అవకండి బాబూ! మా పెద్ద రైతు సానా మంచోడు. దేవుడిలాటోడు. కట్టం సుకం ఆలోసిత్తడు. ఎయ్యి రూపాయిలు వొడ్డీ దీసుకోకండ నా కూతురు పెల్లికి అప్పిచ్చినాదు బాబూ! నా కూతురికి పెల్లయిపోయి మొగుడింటికెల్లిపోనాది. నా కొడుకు నాకు సాయం గుండి ఎవసాయం సేత్తున్నాడు. మరో మడిసెక్క కొందామని సూత్తన్నాను. అదీ నా నిజమైన కత బాబూ! నా కూతురుకి మాన బంగమా? దాని జోలికెవుడొచ్చినా ఆడ్ని బతకనివ్వను బాబూ! పాపం! పట్టంలో తమరు కూకుంటే మా గురించేటి తెలుస్తాది తమకి?'

'అయితే మీలో ఎవరికీ కష్టాల్లేవా?' 'కట్టాలెవురిగుండవు బాబూ? నీకు నేవా? ఒస్తాయి పోతాయి. ఆటి గురిచ్చి రాయటానికేటుంటది?

చిరా దండుగ! చెలవ్ బాబూ! తమరు మున్సబు గారి కొడుకు దగ్గరికెల్లండి. ఆడికీ సొల్లు కబుర్లన్నీ గావాల! మీకూ బాగా ఊసు పోద్ది.' ●


కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్